# నేరనిరోధం

ఉదయం ఆరు గంటల వేళ. ఇంకా సూర్యు డుదయించనైనా లేదు. స్టేషనుకు వెళ్లే దోవలో పేవ్‌మెంట్ మీద అప్పుడే 'మూడు ముక్కలాట' జోరుగా సాగుతున్నది. దాదాపు ఇరవైయేళ్లవాడొకడు అటు కూర్చుని చేతి రుమాలు మీద మూడు పేకముక్కలను అటూ యిటూ మారుస్తున్నాడు. ఆ చుట్టూ దాదాపు పది పదిహేను మంది చేరివున్నారు. వా రిలో కొందరి చేతుల్లో సంచులున్నాయి. అంటే వారు రైలుకు వెళ్లవలసిన ప్రయాణీకు లన్నమాట. అక్కడివారిలో కొందరు ఒక ముఠా. వారు ముందు పందెం పెట్టడం ప్రారంభిస్తారు. ఆ ఆట ఆడేవాడికీ తమకూ




సంబంధం ఉన్న విషయం ఎవరికీ తెలియకుండా చాలా నేర్పుగా ప్రవర్తిస్తారు. ప్రయాణీకు ల్లాగా కనిపించేందుకు చేతుల్లో సంచులు కూడా ఉంచుకుంటారు. వారు పందెం వేసినప్పుడల్లా రూపాయకు మూడేసి రూపాయల చొప్పున వస్తూనే ఉంటుంది. ఇలా కొద్దిసేపు జరిగేసరికి మిగిలినవారిలో కొందరు రైలుకు వేళ అవుతున్నా సందేహించక పందెం వెయ్యటం ప్రారంభిస్తారు. సాధారణంగా ఉన్నవూరి వా రెవరూ యిలా మోస పోరు కాని, యితర వూళ్ల నుంచి ఏవో పనుల మీద వచ్చినవారు ఈ మోసంలో వెంటనే పడి పోతారు. అలా చేతిలో ఉన్న డబ్బంతా పోగొట్టు కుని, రైలు ఛార్జీలకు కూడా లేని దీనస్థితిలో ఆ అమాయకులు బాధపడుతూ ఉండటం సామాన్య మైన విషయమే.

ఆ గుంపుల్లోనుంచి ఒక మధ్య వయస్కుడు చేతిలో సంచితో బయటికి వచ్చాడు. అతని మొహం నిర్విణ్ణమై ఉంది. అతని దుస్తులూ, వాలకమూ చూస్తే కాయకష్టం చేసి జీవించే వ్యక్తిలా ఉన్నాడు. మాటిమాటికీ పైపంచెతో

ఆ యువకుడు భవిష్యత్తును గురించిన ఆశలతో ధైర్యంగా నిగ్రహంతో అడుగులు వేస్తూ నడిచి వెడుతున్నాడు. అతని గత చరిత్ర ఏమిటి ? ఈ ఆశలను నిగ్రహాన్ని అతనిలో చిగురిపింపం జేసిందెవరు ?

# నేరనిరోధం

మొహం తుడుచుకుంటున్నాడు. సిగ్గుపడుతున్నాడు. అతని వెంటనే మరొక వ్యక్తి బయటికి వచ్చి కొద్ది గజాలు నడిచి నెమ్మదిగా "ఎంత అమాయకులండీ మీరు ! ఇరవై రూపాయలు ఐదు నిమిషాల్లో గంగపాలు చేసుకున్నారు. ఏవూరు మీది ?" అని అడిగాడు. ఆ వ్యక్తి సిగ్గు పడుతూ వూరిపేరు చెప్పాడు.

కొద్ది క్షణాల్లోనే గుంపులో కలవరం బయలుదేరింది. ఆ యిరవైయేళ్లవాడు జేబురుమాలును విదిలించి భుజంమీద వేసుకుని పేక ముక్కలను జేబులో దాచుకుని నడవటం ప్రారంభించాడు. దాదాపు అయిదారుగురు వ్యక్తులు అతన్ని అనుసరించారు. వారి ప్రవర్తన చిత్రంగా మారిపోయింది. ఏదో రైలు దిగి వస్తూన్న ప్రయాణీకులవలె మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

ఎదురుగా మోటారు సైకిల్‌మీద నెమ్మదిగా వస్తున్నాడు ఇన్‌స్పెక్టర్ పార్థసారధి. అతడీ గుంపును వీధి చివరినుంచి చూశాడు. అతడు నెమ్మదిగా ఆ పరిసరాల్లోకి వచ్చాడు. ఆ జూదరుల గుంపు అతన్ని దాటి ముందుకు పోయింది. పార్థసారధి చూపులు ఆ యిరవైయేళ్లవాడి మీద నిలిచాయి. వాడు ఎర్రగా పొడుగ్గా ఉన్నాడు. మాటిమాటికీ నుదుటిమీద పడుతున్న జుట్టును తల విదిలించి పైకి తోస్తున్నాడు. కాకీ నిక్కరూ, తెల్లని చొక్కా తొడుక్కుని ఉన్నాడు.

పార్థసారధి యిక వాణ్ణి మరిచిపోడు. ఎంత మందిలో కలిసి నుంచున్నప్పటికీ వాణ్ణి యిట్టే గుర్తు పట్టగలడు. అతడు పేవ్‌మెంట్ పక్కగా మోటారు సైకిల్ ఆపి చేతిలో సంచితో దీనంగా నిలబడివున్న ఆ వ్యక్తిని చూశాడు. అతని అనుమానం నిజమైంది. ఆ వ్యక్తి కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

పార్థసారధి అతన్ని "ఎంతపోయిం దేమిటి ?" అని అడిగాడు. ఆ వ్యక్తి మాట్లాడలేదు. ప్రక్కనే నిలబడిఉన్న సానుభూతిపరుడు "ఇరవై రూపాయలు పోగొట్టుకున్నాడండీ. ఆతనిది తెనాలి దగ్గర ఏదో వూరట. పొలం కౌలుకు చేస్తూ యీ వూళ్లో ఉన్న కామందులకు డబ్బు యిచ్చి పోదామని వచ్చి తిరిగి వెడుతూ యీ మోసంలో పడ్డాడు. రైలు ఛార్జీకి కూడా డబ్బు మిగల్లేదు" అని జవాబు చెప్పాడు.

పార్థసారధి నిట్టూర్చి "బాగానే వుంది. ఇంకేం? మళ్లీ ఆ కామందుల యింటికే వెళ్లి, రైలు ఛార్జీలకు డబ్బు అడిగి తెచ్చుకో. నువ్వు చిన్న వాడివి. కష్టపడి జీవించేందుకు అలవాటుపడ్డ వాడివి. అయిదు నిమిషాల్లో అయిదు పైసలు సంపాయించేందుకైనా ఎంత కష్టపడవలసి ఉంటుం ఉంటుందో నీకు తెలుసు. ఇలా అసలు కష్టపడకుండా సులభంగా బ్రతక నేర్చినవారు కొందరుంటారు. నీబోటివారు కాస్త నిగ్రహంతో ప్రవర్తిస్తేకానీ వారి ఆట కట్టదు. ఇకమీదట ఎప్పుడీ వూరికి వచ్చినా నీ పనేదో నువ్వు చూసుకుని వెళ్లిపో" అన్నాడు.

ఆ వ్యక్తి తలవూపి వెనక్కు తిరిగి వెళ్లిపోయాడు. పార్థసారధి వేగం హెచ్చించి స్టేషనుకు వెళ్లిపోయాడు.

* * *

మూడు రోజుల తర్వాత ఒకనాడు సాయంకాలం ఆరు గంటల సమయంలో పార్థసారధి మామూలు దుస్తులతో స్టేషను వెనుకవైపు నడుస్తున్నాడు. ఆ రోడ్డుమీద అంతగా రద్దీ లేదు. చెదురు చెదురుగా మాత్రం జనం నడుస్తున్నారు. పార్థసారధికి అనాటి రాత్రి ఒక సినిమా హాలు దగ్గర డ్యూటీ పడింది. అదేదో కొత్త సినిమా. ఆనాడే విడుదలయింది.

పార్థసారధి ఆలోచిస్తూ నడుస్తున్నాడు. అతనికి సినిమాహాళ్ల దగ్గర డ్యూటీ అంటే చిరాకు. ఆ సినిమాను మొదటినాడే చూసే కోరికతో జనం విచ్చలవిడిగా ప్రవర్తిస్తారు. తమ తమ అంతస్థులనూ, చదువు సంస్కారాలనూ కూడా మరిచిపోయి ఒకరి నొకరు తోసుకుంటూ, కుమ్ముకుంటూ టిక్కెట్లకోసం కొట్లాడుకొనే ఆ జనాన్ని చూస్తే ఆశ్చర్యంగా ఉంటుంది. ఒకసారి యిలా క్రమం తప్పిన జనాన్ని అదుపులో పెట్టేందుకు అతడు చేతిబెత్తం ఉపయోగించవలసి వచ్చింది. కాని ఆ రాత్రి అంతా అతనికి నిద్ర పట్టలేదు. వెనక వున్న వ్యక్తులు మూర్ఖంగా తోసుకుని వచ్చేస్తూ ఉండగా "అబ్బే ! యింక లాభంలేదు. ఇంటికి వెళ్లిపోదాం" అనుకుంటూ యివతలికి వచ్చే ప్రయత్నం చేస్తున్న ఒక నలభైయేళ్ల స్కూలు టీచరుకు పార్థసారధి చేతిబెత్తపు దెబ్బ తగిలింది. ఆయన రుద్రుడైనాడు. ఆయన కళ్లు క్షణంలో ఎర్రబడ్డాయి. పార్థసారధి చలించిపోయాడు. అయితే మరుక్షణంలో ఆయన ఎందుకో తగ్గిపోయి ఏమీ మాట్లాడకుండా తల వంకించి వెళ్లిపోయాడు. పార్థసారధి మేనగోడలు పదేళ్లపిల్ల ఆయన పనిచేస్తున్న స్కూల్లోనే చదువుతున్నది. అతడు మర్నాటి ఉదయమే మేనగోడలి వెంట స్కూలుకు వెళ్లి ఆయనను ఒంటరిగా కలుసుకుని క్షమాపణ చెప్పుకున్నాడు. ఆయన నవ్వి "అబ్బే ! మీ రంతగా బాధపడవలసిన అవసరం లేదు. తప్పు నాది. అలా విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న గుంపులో ఉండటమే నేను చేసిన తప్పు. 'ఏదో పౌరాణిక చిత్రం కదా, చూద్దాం' మని వచ్చాను. తగిన శాస్తి అయింది. మీరేమీ బాధపడకండి" అన్నాడు.

అప్పటినుంచి పార్థసారధికి సినిమాహాళ్ల దగ్గర డ్యూటీ అంటే తగని అసహ్యం. అయినా ఇవాళ తప్పలేదు.

ఆలోచనలోపడి నడుస్తున్న పార్థసారధి ఆగిపోయాడు. కొన్ని గజాల దూరంలో ఒక చిత్రం జరుగుతున్నది. మూడునాళ్ల క్రిందట 'మూడు ముక్కలాట' ఆడిన కుర్రవాడు పార్థసారధికి గుర్తే. వాడు మరో మనిషితో మాట్లాడుతున్నాడు. అవతలి వ్యక్తి చేతులలో ఒక బంగారపు కడ్డీ ఉన్న పొట్లం ఉంది. వా డంటున్నాడు. "నేనూ, మీరూ ఒక్కసారే చూశాం కదా, దాన్ని ? ఎవరో కొనుక్కుని వెడుతూ పారేసుకుని ఉంటారు. కనీసం యిరవై నవరసులైనా ఉండకపోదు. నేను బీదవాణ్ణి. చదువుకుంటున్నాను. అంతా మీరే తీసుకుపోయేట్టయితే నేను కేకలువేసి నలుగుర్నీ పిలుస్తాను. మీరు వూరికి వెళ్లిపోతున్నారు కదా ! నాకేమో రేపటినుంచే పరీక్షలు. అందువల్ల మీ దగ్గర ఎంత ఉంటే అంత యివ్వండి. నా దారిన నేను పోతాను."

అవతలి వ్యక్తి ఆలోచించి జేబులో నుంచి కొన్ని పది రూపాయల నోట్లు తీసి లెక్కపెట్టి "ఇదిగో ఇవి యాభై రూపాయలు. ఈ అయిదు రూపాయలు నాకు రైలు ఖర్చుకు ఉంచుకుంటున్నాను. ఈ మొత్తం తీసుకుపో" అన్నాడు.

వా డా నోట్లు అందుకుని జేబులో ఉంచుకుని "యాభై రూపాయలేనా ? నాకు వీలుంటే మీ వెంటనే వచ్చి అందులో సగం భాగం తీసుకునేవాణ్ణి. మీరు అదృష్టవంతులు. అంత బంగారమూ యాభై రూపాయలకే సంపాయించారు" అంటూ కదిలిపోయాడు. ఆ వ్యక్తి చుట్టూ చూచి ఆ పొట్లాన్ని సంచిలో ఉంచుకుని త్వర త్వరగా స్టేషనువైపు వెళ్లిపోయాడు.

పార్థసారధి శిలాప్రతిమ వలె నిలబడిపోయాడు. అతని కేమీ తోచలేదు. తనేమో డ్యూటీలో లేడు. పైగా మామూలు దుస్తుల్లో ఉన్నాడు. ఆ వ్యక్తి అప్పుడే కనుచూపుమేర దాటిపోయాడు. ఆ యిరవైయేళ్ల కుర్రవాడు వీధి మలుపు తిరిగి అదృశ్యమై పోయాడు.

పార్థసారధికి జాలి వేసింది. అనాయాసంగా బంగారం స్వంతం చేసుకునే ప్రయత్నంలో ఆ వ్యక్తికి బుద్ధి పనిచేయడం మానివేసిందన్నమాట. అత్యాశకు పోయి ఒక యిత్తడి ముక్కను బంగారమని నమ్మి యాభై రూపాయలను చేతులారా వదులుకున్న ఆ వ్యక్తి యింటికి వెళ్లి అసలు విషయం తెలుసుకుని ఎంతగా బాధపడతాడో !

పార్థసారధి నెమ్మదిగా నడిచి యింటికి వెళ్లి భోజనంచేసి కాస్సేపు విశ్రాంతిగా కూర్చున్నాడు.

దాదాపు తొమ్మిది గంటల సమయంలో లేచి 'డ్రస్' వేసుకుని కాలినడకను బయలుదేరి సినిమాహాలు దగ్గరికి వచ్చాడు. అప్పటి కింకా మొదటి ఆట వదలలేదు. అయినా హాలు బయట ఇసకవేస్తే రాలనంతగా జనం క్రిక్కిరిసి ఉన్నారు. అప్పటికే ఆడవాళ్ల 'బుకింగ్' దగ్గర కలవరం బయలుదేరింది. ఎవరో ఒకామె కూతురి మెడలో ఉన్న గొలుసు పోయిందని గోల పెడుతున్నది. పది పన్నెండేళ్ల కుర్రవాడొకడు అందరి జేబుల వంకా పరిశీలనగా చూస్తూ జనం మధ్య తిరుగుతున్నాడు. అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసులు జనాన్ని 'క్యూ' లో ఉంచేందుకు శ్రమ పడుతున్నారు. పార్థసారథి గేటు దగ్గర ఒక పక్కగా నిలబడి ఉన్నాడు.

మొదటి ఆట అయిపోయి రెండో ఆటకు టిక్కెట్లివ్వడం ప్రారంభించారు. అప్పటికి అక్కడి వ్యవహారం పూర్తిగా మారిపోయింది. జనం తోసుకోవటం ప్రారంభించారు. ఆ తొక్కిడికి నిలవలేని వారు కొందరు "పోన్లే, వెధవ సినిమా ! ఇవాళ కాకపోతే మరోనాడు చూడవచ్చు" అనుకుంటూ వెనక్కు తిరిగి వచ్చేస్తున్నారు. పోలీసులు చేతుల్లో బెత్తాలు ఉంచుకుని జనాన్ని అదుపులో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది యి ఉండగా కొందరు బొత్తులు బొత్తులు టిక్కెట్లు తీసుకుని బయటికి వచ్చి 'బ్లాకు' లో అమ్మటం ప్రారంభించారు. అక్కడ "వ్యా ఒక్కొక్క టిక్కెట్టు మాత్రమే" అని ప్ర ది అయినా యీ బ్లాకులో అమ్మే వారి న్ని టిక్కెట్లు ఎలా దొరుకుతున్నాయో ఎవరి తెలీదు. వారు టిక్కెట్టు ధరకు రెండింతలు, మూడింతలు చేసి అమ్ముతున్నారు. ఒత్తిడి జాస్తిగా ఉండటంవల్ల దొరకవేమోనని, ఆ రద్దీలో ముందుకు పోలేకనూ, చాలామంది ఆ టిక్కెట్లు కోసం ఎగబడుతున్నారు. పార్థసారథి పక్కనే ఒకడు "కుర్చీ టిక్కెట్టు రెండున్నర" అని నెమ్మదిగా అంటూవుండటం వినిపించింది. అతడు పక్కకు తిరిగి చూశాడు. ఆ యిరవైయేళ్ల వాణ్ణి అతడు మరచిపోలేదు. కొద్దిసేపటి క్రితమే దొంగ బంగారంతో యాభై రూపాయలు కాజేసి మళ్లీ సినిమా టిక్కెట్లు 'బ్లాకు' లో అమ్మేందుకు తయారైనా డన్నమాట.

వాడు పార్థసారథిని చూచి హఠాత్తుగా ఆగిపోయాడు. చేతిలో ఉన్న టిక్కెట్లను లాగు జేబులో దాచేసి యేమీ యెరగని వాడిలా దిక్కులు చూడటం ప్రారంభించాడు. అయితే పార్థసారథి వాణ్ణి వదలలేదు. వాడి వెంటనే ఉండి కని పెట్టడం మొదలుపెట్టాడు. వాడికేమీ తోచ లేదు. టిక్కెట్లన్నీ అలాగే ఉండిపోయాయి. సినిమా మొదలుపెట్టేవేళ అయింది. జనం 'బ్లాకు' లో ఎంత అయినా సరే టిక్కెట్లు కొనెయ్యటానికి సిద్ధంగా ఉన్నారు. వాడు పార్థసారథి చూపుల నుంచి తప్పించుకుపోయే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. అయినా అతని తీక్షణమైన చూపులు వాణ్ణి వెంటాడుతూనే ఉన్నాయి.

రెండో ఆట ప్రారంభించారు. టిక్కెట్లు దొరకనివారు నెమ్మదిగా యిళ్లకు తరలిపోతున్నారు. వాడి ప్రాణం ఉసూరు మన్నది. వాడీ టిక్కెట్ల మీద మొత్తం యిరవై రూపాయలదాకా పెట్టుబడి పెట్టాడు. ఇక అదంతా గంగపా లయినట్లే. ఈ టిక్కెట్లింక పనికిరావు.

పార్థసారిథి వాడి వంక జాలిగా చూశాడు. వాడి కళ్లల్లో నీళ్ల తిరుగుతున్నాయి. అలా ఎవరి దృష్టిలోనూ పడకుండా చాటుగా బ్లాకులో టిక్కెట్లమ్ముకుని వచ్చిన మిగిలినవారు కొందరు డబ్బు లెక్కపెట్టుకుంటున్నారు. హాలు ముందు జనం బాగా తగ్గిపోయారు. వాడు నెమ్మదిగా నడవటం ప్రారంభించాడు. వాడి స్నేహితులు ముగ్గురు ఒక్కొక్కడు పదేసి రూపాయల లాభం సంపాయించారు.

పార్థసారథి ఒక పోలీసును సైగచేసి పిలిచి "అలా చూడు. ఆ గళ్ల బనీను వేసుకుని నడుస్తున్నాడే. వాడికి తెలియకుండా వెంట వెళ్లి యిల్లెక్కడో కనుక్కుని రా. మేము స్టేషనులో ఉంటాము" అని చెప్పాడు. ఆ పోలీసు "అలాగేనండి" అంటూ వేగంగా నడిచి చిటికెలో అంతర్థానమైపోయాడు.

*　　*　　*

మర్నాటి ఉదయం పార్థసారథి కాఫీ, టిఫినూ ముగించి వరండాలో కూర్చుని దినపత్రిక చదువుతూ ఉండగా ఆ పోలీసు వచ్చి "నమస్కారం సార్" అన్నాడు. పార్థసారథి "అలా కూర్చో ! నేను అయిదు నిమిషాల్లో తయారై వస్తాను. అక్కడికి ఒకసారి వెళ్లి వద్దాం" అంటూ లోపలికి వెళ్లి కొద్దిసేపట్లోనే పంచలోకి వచ్చాడు. ఇద్దరూ నడవటం ప్రారంభించారు.

దాదాపు పదిహేను నిమిషాలసేపు నడిచి అక్కడికి చేరుకున్నారు. ఆ వీధి అంతా నిర్మానుష్యంగా ఉంది. అదొక పెంకుటిల్లు. చాలా పాతది. ఒకవైపు కప్పు కుంగిపోయి ఉంది. వాకిట్లో కొద్దిగా ఖాళీ స్థలం ఉంది. అక్కడ ఒక చిక్కుడుపాదుకు చిన్నచిన్న కర్రలతో పందిరి వేస్తూ అరవైయేళ్ల ముదుసలి కనిపించాడు. పార్థసారథి అంచనా వేసుకున్నాడు. ఇది వాడు యింట్లో ఉండే సమయంకాదు. తను వచ్చిన పని త్వరగా పూర్తిచేసుకుని మళ్లీ స్టేషనుకు వెళ్లిపోవాలి. తను చెయ్యగలిగింది చేస్తే యిక వాడి రాత ఎలా ఉంటే అలా అవుతుంది.

అతడు వాకిట ఉన్న చిన్న తలుపును తోసుకుని లోపలికి అడుగు పెట్టాడు. అలికిడి విని వెనుదిరిగి చూసి ఆ వృద్ధుడు 'ఎవరు ?' అంటూ దగ్గరగా వచ్చి చూసి నివ్వెరపోయాడు. మళ్లీ ఒక్కక్షణంలో తేరుకుని "రండి. ఎవరికోసం వచ్చారు ?" అన్నాడు. పార్థసారథి నవ్వుతూ "మీరేమీ కంగారు పడకండి. ఒక చిన్న సహాయం కావలసిఉండి వచ్చాను. ఈ చుట్టుపక్కల 'నాగభూషణం' అనే ఆయన ఎవరైనా ఉన్నారా ?" అని అడిగాడు.

ముసలాయన ఆలోచనలో పడ్డాడు. పార్థసారథి ఆయనను పరిశీలించాడు. ఆయన సన్నగా బలహీనంగా ఉన్నాడు. ఆయన కళ్లు గాజుబిళ్లల వలె కాంతివిహీనములై ఉన్నాయి. జుట్టు పండి


మాయచదవాలి

జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు :- .. రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు.. రూ 3-50
సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు .... .. రూ 3 50
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోష్టుద్వారా మీయింటికి పంప బడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

దుర్గా ప్రెస్

RATNAM'S N-OIL

అంగనరములు బలహానతి చెంది. చిన్న దినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) సులక పేటబిల్డింగ్స్, అజంపూరా మార్కెట్ రోడ్, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

శ్రీవత్స వారి
శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

తెల్ల వెంట్రుక లుండవు

రంగులనుచూచి మోసపోవదు, అది తాత్కాలికము. మా సువాసన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనమువిచ్చును ఉన్మాదము తలనొప్పి వగైరా జబ్బుల బాపియుదు "జ్ఞాపకశక్తి" వికంటిచూపును వృద్ధిచేయును కొదిగా నెరసివుంటే ఒక సీసా రు 6. 3 సీసాలు రు 15. సగము నెరసివుంటే ఒకసీసా రు 7. 3 సీసాలు రు 18 పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు 9 లు 3 సీసాలు రు. 24 లు పనిచేయకపోతే ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ

INDRA AYURVFD BHAVAN,
(A) P. O Rajdhanwar (H Bagh)

పోయి ఉంది. ఆయన కొద్దిక్షణా లాలోచించి, "ఆ చివరి యింట్లో ఒకాయన ఉండేవాడండీ. ఆయనపేరు నాగభూషణమే. అయితే యిప్పు డాయన యీ వూళ్లో లేడు" అన్నాడు. మళ్లీ "మీరు నిలబడే ఉన్నారు. యిలా కూర్చోండి" అన్నాడు పంచలో ఉన్న చాపను చూపిస్తూ.

# నేరనిరోధం

పార్థసారథి కూర్చుంటూ "సరే. కనుక్కుం టాము లెండి. మీరు .... " అన్నాడు. ఆ మున లాయన నవ్వి "నా పేరు రామమూర్తి. నేను ఒక ప్రయివేటు కంపెనీలో క్యాషియర్‌గా దాదాపు యిరవై అయిదేళ్లు పనిచేశాను. రెండు సంవత్స రాల క్రితమే క్యాష్‌లో ఒక వంద రూపాయలు 'మిస్' అయిన కారణంగా నన్ను పనిలోనుంచి తీసివేశారు. ఆ డబ్బు ఎలా పోయిందో నిజంగా నా




L.17-X52 TL

హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి

కిప్పటికీ తెలియదు. అంత అనుభవంలోనూ ఎన్నడూ ఒక్క కానీ అయినా ఆవిధంగా లెక్క తేలకుండా పోలేదు. అది నా ఖర్మ అనుకున్నాను. అప్పటినుంచీ యింట్లోనే పడివున్నాను. పైగా పెద్దతనం వచ్చింది. ఇప్పుడిక ఏ పనీ చేసే ఓపిక లేదు. నాకు ముగ్గురు మగపిల్లలు పుట్టి, పెద్దవాళ్లిదరూ పోగా చివరివాడు మాత్రం నా కాధారంగా ఉన్నాడు. స్కూల్ ఫైనల్ పరీక్షలో ఒకసారి తప్పి మళ్లీ చదవటం మానేశాడు. వాడేదో ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. రోజూ పొద్దున్నే పోయి, రాత్రి పొద్దుపోయిన తర్వాత యింటికి వస్తాడు. ఒక్కొక్కరోజు 'నైట్ డ్యూటీ' ఉందని రాత్రల్లా యింటికి రానే రాడు. మొత్తానికి కష్టపడి యింట్లో ఏ లోపమూ రాకుండా చూస్తున్నాడు. నా భార్య అన్నగారికి ఒక్కతే కూతురు. ఆయన భార్య రెండేళ్ల క్రితం పోయింది. అప్పటినుంచి ఆ పిల్ల నిక్కడే ఉంచాడు. ఏదో మంచి ముహూర్తం చూసి ముడిపెట్టెయ్యాలని అనుకుంటున్నాం" అన్నాడు.

పార్థసారథి మౌనంగా విన్నాడు. ఆ వును, ఈ యిరవైయేళ్ల కుర్రవెధవ చేసే ఉద్యోగం ఏమిటో తనకు తెలుసు. ఇంట్లో మాత్రం వాడొక ప్రెస్‌లో పనిచేస్తున్నాడని అనుకుంటున్నారు. అతడు నిట్టూర్చాడు. ముందు గదిలో కిటికీలోనుంచి పధ్నాలుగేళ్ల ఆడపిల్ల కళ్లింతలు చేసుకుని ఒక్కసారి చూసి లోపలికి వెళ్లిపోయింది.

పార్థసారథి లేచి తన యింటి అడ్రసు ఉన్న కాయితం ఆ ముసలాయన కిచ్చి "మీవాడికి 'నైట్ డ్యూటీ' లు లేని మరో ఉద్యోగం వచ్చే ఏర్పాటు చేస్తాను. నన్ను కలుసుకోమని చెప్పండి" అని యివతలికి వచ్చాడు. ఆ ముదుసలి సంతోషంతో "అలాగేనండి! ఆ ఉపకారం చేస్తే చచ్చి మీ కడుపున పుడతాను" అన్నాడు.

వాకిట్లో పార్థసారథి కోసం ఆ పోలీసు కాచుకొని ఉన్నాడు. ఇద్దరూ కలిసి వీధి చివరకు వచ్చేసరికి వా డెదురైనాడు. పార్థసారథినీ, వెంట ఉన్న పోలీసునూ చూసి వాడు గతుక్కుమని మళ్లీ తేరుకుని వెనుదిరిగిచూస్తూ నడిచిపోయాడు.

* * *

మర్నాడు సాయంకాలం అయిదు గంటలవేళ పార్థసారథి ఉత్తరంవైపు ఉన్న వరండాలో కూర్చుని ఉన్నాడు. అతని మేనగోడలు చాపమీద కూర్చుని చదువుకుంటున్నది. పనివాడు వచ్చి "బాబుగారూ! మీ కోసం ఎవరో యిరవైయేళ్ల కుర్రవాడు వచ్చాడండి. ఇక్కడికి పంపించమంటారా?" అని అడిగాడు.

పార్థసారథి ఒక్కక్షణం ఆలోచించి గుర్తుకు తెచ్చుకుని "పంపించు" అన్నాడు. తర్వాత తల పంకిస్తూ "ఫరవాలేదు. వీడిది మరీ అన్యాయపు ప్రవృత్తి కాదు" అనుకున్నాడు. మేనగోడలి నుద్దేశించి "చూడు జ్యోతీ! నువ్వు కాసేపు లోపలికి వెళ్లి చదువుకో" అన్నాడు. ఆ అమ్మాయి పుస్తకాలు సర్దుకుని లేచి లోపలికి వెళ్లింది.


అతను లోపలికి వచ్చాడు. భుజంమీద కొద్దిగా చిరిగిన చొక్కా తొడుక్కుని ఉన్నాడు. జుట్టు శుభ్రంగా దువ్వుకుని ఉన్నాడు. అతని నమ



ఇంటిల్లిపాదికి ఆనందం చేకూర్చే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


తప్పక చదవండి!








సంజన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.




మద్రాసు ఏజంట్లు: మెసర్సు బలభాయ్ & కంపెని, మద్రాసు. దిగుమతి వివరాలకన్నిటికి మెసర్సు ఎం. ఎం. ఖంభట్ వాలా అహమ్మదాబాద్ వారిని సంప్రతించండి. శ్రీకాకుళం స్టాకిస్టు: శ్రీకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్సు, పాలచెట్టు రోడ్, శ్రీకాకుళం. భీమవరం స్టాకిస్టు: మెసర్సు: గుండు అక్కిరాజు & సన్సు, భీమవరం.

# నేరనిరోధం

స్కారం అందుకుని పార్థసారథి ఎదురుగా ఉన్న కుర్చీ చూపించి "కూర్చో, నీపేరేమిటి?" అని అడిగాడు. అతడు భిడియపడుతూ కూర్చుని "కృష్ణ" అన్నాడు. పార్థసారథి చురుకుగా చూస్తూ "నువ్వేదో ప్రెస్‌లో పనిచేస్తున్నావని మీ నాన్నగారు చెప్పారు. ఆ ప్రెస్ పేరేమిటి?" అని అడిగాడు. అతడు మాట్లాడలేదు.

పార్థసారథి మళ్లీ "నువ్వు ఎందుకని మాట్లాడలేక పోతున్నావో నాకు తెలుసు. అబద్ధాలు చెప్పి యింట్లో ముసలి తండ్రిని మభ్యపెట్టావు. రాత్రీ, పగలూ అడ్డమైన అల్లరి గాడిదలతోనూ చేరి అమాయకులను మోసం చేస్తున్నావు. ఏవేవో పనులమీద ఈ పట్టణానికి వచ్చే జనంలో చాలా మందిని రకరకాల ఆటలలో దింపి మోసం చేస్తున్నావు. సినిమా టిక్కెట్లను బ్లాకులో అసలు ధరకు రెండింతలుగా, మూడింతలుగా అమ్మి వచ్చిన డబ్బును "ప్రెస్‌లో వచ్చిన జీతం" అని యింట్లో యిస్తున్నావు. ఇవన్నీ నేను గమనిస్తూనే ఉన్నాను. ఇప్పటికీ యిలాంటిది మితిమీరిపోయి డిపార్టుమెంటు సామర్థ్యాన్నే పట్టణవాసులు శంకిస్తున్నారు. 'ఇలా ఎప్పటికీ సాగుతుంది లెమ్మ'ని అనుకుంటే అది ఆత్మవంచనే. ఇటువంటివారి నెవరినీ దయతలచి వదిలిపెట్టడమంటూ ఉండదు. స్వంత యిల్లు కాలిపోతూ ఉంటే ఎవడూ చూస్తూ వూరుకోడుగా! అలాగే డిపార్టుమెంటు నిజాయితీని, సామర్థ్యాన్ని జనం శంకిస్తున్న రోజులు వచ్చాయి. ఇంకా యిలా మా కంట బడకుండా సంచరించటం మీ చేతగాని పని. ఇలా జులాయిగా ప్రవర్తించేవారెవరూ మానుంచి యిక తప్పించుకోలేరు" అన్నాడు.

అతనేమీ మాట్లాడలేదు. తల వంచుకుని కుర్చీలో అలాగే కూర్చున్నాడు. పార్థసారథి కాస్సేపాగి "నువ్వు కొంత చదువుకున్నవాడివి. ఇంటి బరువులూ, బాధ్యతలూ అన్నీ నిర్వహించుకోవలసిన వాడివి. అదీకాక ముసలి తల్లిదండ్రులూ, కాబోయే భార్యా నీమీద ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారు. నిన్ను రెండు, మూడు సార్లు నేను గమనించాను. నా కెందుకో నీమీద అనుమానం కలుగలేదు. 'నిన్నెవరో తమ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నార'ని అనిపించింది. మీ నాన్నగారితో మాట్లాడిన తర్వాత అది నిజమని తేలింది. నిన్నిప్పుడిలా ఉపయోగించుకొనేవారెవరూ నువ్వు పట్టుబడిననాడు, నిన్ను రక్షించలేరు. నీ హితంకోరి చెబుతున్నాను. నా మాటలు నీకు కష్టం కలిగించవచ్చు. అయినా సరే చెప్పడం నా విధి. ఇకనుంచి వళ్లు దగ్గర ఉంచుకుని మంచీ చెడూ తెలుసుకుని ప్రవర్తించు. నిన్ను నేను గమనిస్తూనే ఉంటాను. నువ్వు యిక తప్పించుకోలేవు. బాగా ఆలోచించుకుని నీకు మంచిగా బ్రతకటం యిష్టమైతే నాలుగు రోజుల తర్వాత నాక్కవచ్చి కనిపించు. నేను శాయశక్తులా ప్రయ

త్నించి నా పలుకుబడి ఉపయోగించి, చిన్నదైనా సరే, ఒక పని యిప్పించే ప్రయత్నం చేస్తాను. ఇక నువ్వు వెళ్లవచ్చు" అన్నాడు.

అతడు ఒక్క క్షణం అలాగే నిశ్శబ్దంగా కూర్చుని తర్వాత లేచి నమస్కారం చేసి నెమ్మదిగా నడిచి బయటికి వెళ్లిపోయాడు. పార్థసారధి మళ్లీ పేపరు చదవటంలో నిమగ్నుడైనాడు.

* * *

వారం రోజుల తర్వాత పార్థసారధి స్టేషన్లో పని చూసుకుంటూవుండగా కృష్ణ వచ్చాడు. అతనిలో చాలా మార్పు కనిపిస్తున్నది. అతడు ఉద్యోగంలో చేరి రెండు రోజులే అయింది. నెలకు డెబ్బయి రూపాయల వేతనం వచ్చే ఆ ఉద్యోగం పార్థసారధి చేసిన ప్రయత్నంవల్ల వెంటనే దొరికింది.

పార్థసారధి అతన్ని చూసి "ఎలా ఉందోయ్ ఉద్యోగం? ఇలా కుర్చీ లో కూర్చో" అన్నాడు. అతడు నవ్వి "హాయిగా ఉన్నదండి. మీ స్నేహితుడు ధర్మరాజుగారు నిజంగా ధర్మరాజేనండీ? ఓపికతో పని అంతా నేర్పారు. పైగా నేను చెయ్యవలసిన పని కూడా అంత కష్టమైనదేమీ కాదు" అంటూ ఆగి జేబులోనుంచి ఒక శుభలేఖ తీసి పార్థసారధి చేతి కిచ్చాడు. పార్థసారధి దాన్ని అందుకుని చదివి "ఓహో! ఫస్టుగా ఉంది. పిల్లపేరు రుక్మిణి. వరుడిపేరు కృష్ణుడు. బాగా కుదిరింది. కృష్ణుడు ఇంక దొంగపనులు మాని వేసినట్టేగా. ఇక ఫరవాలేదు" అంటూ నవ్వాడు. కృష్ణ చేతులు జోడించి "మీరు తప్పకుండా రావాలి. మా నాన్నగారు కూడా అలా చెప్పమన్నారు" అన్నాడు. పార్థసారధి లేచివస్తూ "ఓరి పిచ్చివాడా! పెళ్లి ఆహ్వానం వదులుకునే మూర్ఖు డెవరైనా ఉంటారా? తప్పకుండా వచ్చి నీ పక్కనే కూర్చుంటానులే. దిగులు పడకు" అన్నాడు.

ఆ యువకుడు భవిష్యత్తును గురించిన ఆశలతో, ధైర్యంగా నిగ్రహంతో అడుగులు వేస్తూ నడిచి వెడుతూవుండగా, వీధిమలుపు తిరిగే వరకూ చూసి పార్థసారధి సంతోషంతో యీల వేసుకుంటూ యింటివైపు నడిచాడు. ★

అందమైన నర్సుతో ఒక మెడికల్ స్టూడెంటు ఇలా అన్నాడు. "జబ్బుపడి, మీరు ఉన్న వార్డులో రోగిగా ఉండే అదృష్టమే అదృష్టం."

ఆనర్సు ఇలా అన్నది: "మీ కోరిక నెరవేరాలంటే అదృష్టం ఒక్కటే చాలదు. అద్భుతమూ జరగాలి. నేను నర్సుగా ఉన్నది మెటర్నిటీ వార్డులో."

—సి. ఉష (మద్రాసు)


సిద్ధమకరధ్వజము.

నరములకు పటుత్వము, శరీరపుష్టి, బలము కలుగ జేయును

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ఆలమూరు పోస్టు, చింతలూరు, తూర్పుగోదావరి జిల్లా.

ఏజెన్సీ:-2, రతన్ బజారు, మద్రాసు-1



పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీన్నీ, మీ సరియైన చర్యనుగురించీన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.



